ప్రజాశక్తి
శుక్రవారం 8 మార్చి 2024 5
శ్రీ సత్యసాయి

1,12,482 మందికి వైఎస్ఆర్ చేయూత

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి తదితరులు

జిల్లాలో వైఎస్ఆర్ చేయూత నాలుగో విడతకు సంబంధించి 1,12,482 మంది లబ్ధిదారులకు నాలుగవ విడతతో కలిపి రూ.211 కోట్లు జమ చేసినట్లు డీఆర్డీఏ పీడీ నరసయ్య తెలిపారు. గురువారం నాడు జిల్లా స్థాయి చేయూత పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ చేయూత సహాయాన్ని సద్వినియోగం చేసుకుని జీవనోపాధిని మెరుగు పర్చుకోవాలాన్నరు. అనంతరం మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అహుడ ఛైర్పర్సన్ లక్ష్మీనరసమ్మ, పుట్టపర్తి మున్సిపాల్టీ వైస్ ఛైర్మన్లు తిప్పన్న, లక్ష్మీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అతివా.. ధికారం ఎక్కడ..!

◆ 72 ఏళ్లలో 11 మందే చట్టసభలో అడుగు ◆ అదీ రిజర్వు స్థానాల్లోనే అధికం

నేడు మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అతివ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ రాణిస్తోంది. పురుషుడితో సమానం అని చెప్పుకుంటున్నప్పటికీ ఆచరణలో అది ఏ మాత్రం కాదన్నది నిష్టూర సత్యంగానే ఉంటోంది. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రధానమైన చట్టసభల్లోకి ఇప్పటికీ అడుగు పెట్టిన వారు నామమాత్రమనే చెప్పాలి. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత 1952 నుంచి ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు చూస్తే 72 సంవత్సరాల కాలం అవుతోంది. ఈ సుదీర్ఘ కాలంలోనూ అతివలు చట్టసభల్లో అడుగు పెట్టింది తక్కువనే చెప్పాలి. చట్టసభలకు సంబంధించి ఉమ్మడి అనంతపురం జిల్లా వరకు చూస్తే 72 సంవత్సరాల కాలంలో ఇక్కడి నుంచి అసెంబ్లీలో అడుగు పెట్టిన మహిళలు కేవలం 11 మంది మాత్రమే కావడం గమనార్హం. అది కూడా అసెంబ్లీ వరకే పరిమితమై ఉన్నారు. లోక్సభలో జిల్లా నుంచి అడుగు పెట్టిన మహిళ ఒక్కరంటే ఒక్కరు లేరు. పోటీ చేసిన దాఖలాలు కూడా కనిపించలేదు.

రిజర్వు స్థానాల్లోనే అత్యధికం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో 2009 పునర్విభజన సమయంలో నియోజకవర్గ స్వరూపాల్లో మార్పు జరిగినప్పటికీ సంఖ్యలో మార్పులేవు. ఇందులో నుంచి చూసినప్పుడు తొమ్మిది మంది మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టిన వారున్నారు. ఇందులో ఒక్క శింగనమల ఎస్సీ రిజర్వు నియోజకర్గం నుంచే నలుగురు ఉన్నారు. మొదట రుక్మిణీదేవి కాగా తరువాత శమంతకమణి ఎన్నికయ్యారు. ఆమె మంత్రిగానూ పనిచేశారు. ఆ తరువాత ఆమె కూతురు యామినిబాల ఎమ్మెల్యేగా ఎన్నికైన వారిలోనున్నారు. 2019లో జొన్నలగడ్డ పద్మావతి ఎన్నిక అయ్యారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కూడా ఎస్సీ రిజర్వు ఉండగానే ఎం.లక్ష్మిదేవి, శారదాంబలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అన్రిజర్వుడు అయ్యాక 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచి ఉషచరణ్ శ్రీ ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి అయ్యారు. మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బి.లక్ష్మిదేవి ఒకసారి, హిందూపురం నుంచి మరోసారి ఎన్నికయ్యారు. ఇక ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జి.జయలక్ష్మమ్మ ఒకసారి ఎన్నికయ్యారు. 2005లో పరిటాల రవీంద్ర హత్యగావించబడ్డాక అనూహ్యంగా ఆయన భార్య పరిటాల సునీత మొదట పెనుకొండ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత కొత్తగా ఏర్పాటైన రాప్తాడు నియోజకవర్గం నుంచి 2009, 2014లో గెలుపొందారు. మంత్రిగానూ పనిచేశారు. గుంతకల్లు నియోజకవర్గం నుంచి గాదె నీలావతి ఎన్నిక అయ్యారు. ఆయన తండ్రి గాదెలింగప్ప హత్య గావించబడిన తరువాత 2004 ఎన్నికల్లో ఆమె అక్కడి నుంచి ఎమ్మెల్యే గెలుపొందారు.

పార్లమెంట్కు నిల్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. వీటికి 17 సార్లు ఎన్నికలు జరిగాయి. వీటిల్లో ఏ ఒక్క ఎన్నికల్లోనూ మహిళలు పోటీ చేసి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన దాఖలాల్లేవు. పోటీకి అవకాశం దక్కిన దాఖలాలు కూడా లేవు.

వచ్చే ఎన్నికల్లోనైనా తగిన ప్రాధాన్యత లభించేనా

అతివలక అందలమెక్కించడమే తామంటే తాము ముందున్నామని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ప్రకటనలు చేస్తుంటాయి. అయితే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏ మేరకు వారికి అవకాశం కల్పించనున్నారన్నది చర్చ నడుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకు చూస్తే వైసిపి ఒకరికి చోటు కల్పించగా, టిడిపి ఇద్దరికి అవకాశం కల్పించింది. పార్లమెంటుకు హిందూపురం స్థానానికి వైసిపి తొలిసారిగా మహిళా అభ్యర్థిని ప్రకటించింది.

అనంతను అభివృద్ధి చేశాం

◆ కరువు జిల్లాకు కార్ల పరిశ్రమ తెచ్చాం
◆ విజన్లేని నాయకుడు జగన్మోహన్రెడ్డి
◆ రెండు నెలల్లో వైసిపి పతనం ఖాయం
◆ శంఖారావంలో నారా లోకేష్

ప్రజాశక్తి-హిందూపురం, మడకశిర, పెనుకొండ



రెడ్ బుక్ చూపిస్తూ మాట్లాడుతున్న నారా లోకేష్

పెనుకొండ శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

కరువుకు నిలయం అయిన అనంతపురం జిల్లాను టిడిపి పాలనలో అన్ని విధాలా అభివృద్ధి చేశామని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ తెలియజేశారు. నారా లోకేష్ చేపట్టిన శంఖారావం 2వ విడత యాత్ర శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రారంభం అయ్యింది. గురువారం నాడు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, మడకశిరలో బహిరంగ సభలు నిర్వహించారు. రాత్రి పుట్టపర్తి నియోజకవర్గంలో బస చేశారు. బహిరంగ సభల్లో నారా లోకేష్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయానికి అనేక విధాలుగా ప్రోత్సాహం అందించామన్నారు. కరువు జిల్లాలో ఏకంగా కార్లు తయారుచేసే పరిశ్రమ తీసుకువచ్చిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. కియా అనుబంధ సంస్థల ద్వారా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఐదేళ్లలో 1.30 లక్షల మంది రైతులకు 90 శాతం సబ్సీడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ను అందించి అనంతను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. ఒకే సంవత్సరంలో ఇన్పుట్ సబ్సీడీ ద్వారా రూ.2వేల కోట్లు రైతులకు అందిచామని తెలియజేశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫేజ్-2, హెచ్ఎల్సి హైలెవన్ మెయిన్ కెనాల్, మిడ్ పెన్నా సౌత్ కెనాల్, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్, ధర్మవరం బ్రాంచ్ కెనాల్ పనులు తెలుగుదేశం పార్టీ పాలనలోనే జరిగాయన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే అనంత అభివృద్ధి ఆగిపోయింద న్నారు. అనంతపురం జీవనాడిగా ఉన్న డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని రద్దు చేసి రైతులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరువు లోకి నెట్టేశాడ న్నారు. కరువులో చిక్కుకుని రైతులు పంటల నష్టపోయినా కనీసం ఇన్ పుట్ సబ్సీడీ ఇవ్వడానికి కూడా ముఖ్యమంత్రికి చేతులు రావడం లేదని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను సాగిస్తోంద న్నారు. ఎలాం టి విజన్ లేని వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్నారు. గంజాయిలో, ఇసుక, మద్యంలో అక్రమాలకు పాల్పడుతూ డబ్బులను దోచుకోవడంలో ఆయనకు విజన్ ఉందన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో మూడు ముక్కలాట ఆడుతున్నారన్నారు. బాబాయ్ వివేకానంద రెడ్డిని చంపింది ఎవరు..? చంపించిందెవరు..? సూత్రధారులు, పాత్రధారులు ఎవరు..? అన్న వాటిపై ఇంతవరకు విచారించక పోవడంలో ముఖ్యమంత్రి ఆంతర్యం ఏమిటంటూ స్వయానా ఆయన చెల్లి సునీత సంధిస్తున్న ప్రశ్నలకు జగన్మోహన్రెడ్డి సమాధానాలు చెప్పాలన్నారు. జగన్మోహన్రెడ్డికి ఓటు వేయొద్దని ఆయన చెల్లెలు చెబుతోంది అంటే జగన్మోహన్రెడ్డి ఎలాంటి వారో అర్థం చేసుకోవాలన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అనంతపురం జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. హిందూపురాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. లేపాక్షిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని తెలియజేశారు. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైసిపి పేటీఎం బ్యాచ్ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బాబు సూపర్ సిక్స్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి టిడిపికి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మడకశిర, పెనుకొండ టిడిపి అభ్యర్థులు సునీల్కుమార్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్, నియోజక వర్గ ఇన్ఛార్జి ఆకుల ఉమేష్, ఒక్కలిక సంఘం రాష్ట్ర కన్వీనర్ వి.ఎం.పాండురంగప్ప, జిబి.సుధాకర్తో పాటు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శంఖారావాన్ని విజయవంతం చేయండి : పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో శుక్రవారం నాడు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అసమర్థ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి శంఖారావం పూరిస్తూ నారా లోకేష్ శుక్రవారం నాడు కొత్తచెరువుకు వస్తున్నారన్నారు. ఉదయం 9 గంటలకు సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని దూర ప్రాంతాల వారు ఎనిమిది గంటలకు సభాప్రాంగణానికి చేరుకోవాలన్నారు. నియోజకవర్గంలోని టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నారా లోకేశ్ సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

నారా లోకేశ్ సమక్షంలో
పలువురు టిడిపిలో చేరిక

పెనుకొండ : పట్టణంలో గురువారం నిర్వహించిన 'శంఖారావం' సభలో పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వారికి లోకేష్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో పరిగి మండలంలోని బీచిగానిపల్లి సర్పంచి ఎస్.గంగాధరప్ప, బాలాజీ, చెన్నకృష్ణారెడ్డి, వెంకటేశులు, రామాంజనేయులు, హనుమంతరెడ్డి, నరసింహారెడ్డి, బాబిరెడ్డి, అశోక్, అంజినాయక్, వికాస్సింగ్, కిరణ్నాయక్ ఉన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

లేపాక్షి : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక దుర్గా వీరభద్రస్వామి ఆల యంలో మహాగణపతి, సుదర్శన హోమం నిర్వహించారు. దుర్గా వీరభద్ర స్వామి గ్రామోత్సవం, ధ్వజా రోహ ణం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి, అర్చకులు సునీలశర్మ, శీనస్వామి, సింహస్వామి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దుర్గావీరభద్రస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

'అధికార' దౌర్జన్యం..?

◆ బిల్లులివ్వకుండానే తహశీల్దార్ కార్యాలయ భవన స్వాధీన యత్నం
◆ అడ్డుకున్న గుత్తేదారుడు

ప్రజాశక్తి-హిందూపురం

కార్యాలయం తెరవడాన్ని అడ్డుకుంటున్న గుత్తేదారుడు

పట్టణంలో తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం పూర్తయినా బిల్లులు మంజూరు చేయకపోవడంతో గుత్తేదారుడు ఆ భవనాన్ని అప్పగించలేదు. ఎన్నికల నేపథ్యంలో ఆ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారని పేర్కొంటూ స్థానిక డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ అమరేంద్ర గురువారం భవనానికి వేసిన తాళం పగలగొట్టి స్వాధీనం చేసుకోవాడానికి యత్నించారు. విషయం తెలుసుకున్న గుత్తేదారుడు బాలాజీ అప్పులు చేసి భవన నిర్మాణం పూర్తి చేశానని, బిల్లులు మంజూరు చేసి భవనం స్వాధీనం చేసుకోవాలని అధికారులతో వాదించారు. లేనిచో తనకు ఆత్మహత్యే శరణమని వాపోయాడు.

పట్టణంలో ఉన్న రెవెన్యూ కార్యాలయ భవనం బ్రిటీష్ కాలంలో నిర్మించింది. ప్రస్తుత అవసరాలకు సరిపోక పోగా శిథిలావస్థకు చేరింది. దీంతో అన్ని సదుపాయాలతో నూతన భవన నిర్మాణం చేపట్టాలని గత చంద్రబాబు ప్రభుత్వం రూ. 1 కోటి మంజూరు చేసింది. ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లు పిలిచి 2018లో నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు చకచకా జరగడంతో మొదటి దశలో రూ. 30 లక్షల బిల్లు చెల్లించారు. నిర్మాణ పనులను గుత్తేదారుడు 2019 మార్చి నాటికి దాదాపు పూర్తి చేశాడు. కార్యాలయం లోపల విద్యుత్, ఫర్నిచర్, తదితర చిన్న పనులు మాత్రమే మిగిలాయి. ఆ సమయంలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో అసలు సమస్య మొదలైంది. బిల్లు వస్తే, మిగిలిన పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడుతామని గతంలోనే గుత్తేదారు తెలుపగా అధికారులు కూడా సరే అన్నారు. బిల్లు చెల్లింపు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదిగో.. ఇదిగో.. అంటూ కాలం గడుపుతుండటంతో విసుగు చెందిన గుత్తేదారుడు ఇప్పటి దాకా చేసిన పనిని రికార్డు చేసి, బిల్లు పెట్టాలని అధికారులను కోరారు. వారు రూ. 58 లక్షల బిల్లును సిద్ధం చేసి, రెండేళ్ల క్రితం సిఎఫ్ఎంఎస్కు పంపారు. టోకెన్ నెంబర్ సైతం వచ్చింది. అయితే ఇప్పటి దాకా బిల్లు మంజూరు కాలేదు. దీంతో భవనాన్ని అప్పగించలేదు. మరోవైపు అప్పులు చేసి పనులు చేసిన గుత్తేదారుడు దివాలా తీశాడు. బిల్లు కోసం అధికార పార్టీలోని నాయకులందరినీ కలిసినా ప్రయోజనం లేకపోయింది. బిల్లు ఇవ్వకపోయినా భవనాన్ని స్వాధీనం చేసుకొని కార్యాలయ పనులకు ఉపయోగించుకోవడానికి రెవెన్యూ అధికారులు కొంత కాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గుత్తేదారుడు తనకు బిల్లు మంజూరైన వెంటనే భవనాన్ని స్వాధీనం చేస్తానని స్పష్టం చేశారు. మిన్నకుండిన అధికారులు గురువారం భవనాలకు వేసిన తాళాలను పగల గొట్టడానికి ప్రయత్నించడంతో గుత్తేదారు అక్కడికి చేరుకుని తలుపులకు అడ్డుగా నిలిచాడు. పదుల సంఖ్యలో అక్కడికి వచ్చిన రెవెన్యూ అధికారులు గుత్తేదారుడితో వాగ్వాదానికి దిగారు. తమకు సర్వ హక్కులు ఉన్నాయని, ఎన్నికల విధుల నిర్వహణకు స్వాధీనం చేసుకొంటామని ప్రకటించారు. చివరకు దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టారు. అందులో ఉన్న వస్తువులను మున్సిపల్ ట్రాక్టర్లలో తరలించారు. మున్సిపల్ కార్మికులతో భవనాన్ని శుభ్రం చేయడానికి ప్రయత్నం చేశారు. దీంతో గుత్తేదారుడు దౌర్జన్యంగా స్వాధీం చేసుకుంటే తాను ఆత్మహత్య చేసుకోవాల్సి ఉంటుదని తెగేసి చెప్పడంతో అధికారులు వెనుదిరిగారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

డిఆర్ఒ కొండయ్య

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ కొండయ్య

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రాజకీయ పార్టీలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, ఉల్లంఘిస్తే ఎన్నికల కమిషన్ నుంచి చర్యలు తప్పవని డిఆర్ఒ కొండయ్య తెలిపారు. కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సాధారణ ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిఆర్ఒ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్ని కల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తుందని, వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తామన్నారు. సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసు కొచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమైందని వీలైనంత వరకూ ముందుగానే నామినేషన్ వేసుకునేలా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలను అనుసరించి పూర్తి అవగాహన కలిగి ఉన్న వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించుకోవా లన్నారు. ఈవీఎంల నమూనా ప్రక్రియను చేపడితే ఓటర్లకు అవగాహన ఏర్పడుతుందన్నారు. ఎన్నికల్లో కమాండ్ కంట్రోల్ రూమ్తో పాటు సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు అభ్యర్థులు పార్లమెంట్ నియోజకవర్గానికి రూ. 95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గానికి రూ. 40 లక్షలు ఖర్చు చేయవచ్చన్నారు. అంతకుమించి ఎక్కువ డబ్బులు వినియోగిస్తే ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం ప్రతినిధి గంగాధర్, సిపిఐ నుంచి ఆంజనేయులు, టిడిపి నుంచి మనోహర్, బిజెపి నుంచి విజయభాస్కర్రెడ్డి, వైసిపి నుంచి రంగారెడ్డి, కాంగ్రెస్ నుంచి పుట్ల గంగాధర్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఒపిఎస్, 117 జిఒ రద్దును
టిడిపి మేనిఫెస్టోలో చేర్చాలి

నారా లోకేష్కు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-పెనుకొండ

పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, జిఒ-117 రద్దు, తదితర అంశాలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ పట్టణంలో గురువారం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, కార్యదర్శి నరేష్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్కి వినతి పత్రం సమర్పిం చారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ-117 పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల విలీనం చేపట్టి ప్రాథమిక విద్యా వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని, తద్వారా వేలాది పాఠశాలలు సింగిల్ స్కూళ్లుగా మారి పోయాయన్నారు. టీచర్ల కొరతతో నాణ్యమైన చదువు అందక విద్యార్థులు, మరో గత్యంతరం లేక పేద తల్లిదండ్రు లు నలిగిపోతున్నారని తెలిపారు. స్కూల్ దూరం కావడంతో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాల పిల్లలు డ్రాపౌట్స్ అవుతున్నారన్నారు. విలీనం వల్ల ఉన్నత పాఠశాలలు సతమ తమవుతున్నాయని, కావున జిఒ-117ను రద్దు చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కోకపోగా మాట తప్పి, దుర్మార్గమైన జిపిఎస్ తెచ్చి మోసం చేసిందన్నారు. ఒపిఎస్ను పునరుద్ధరిం చాలని, ఉద్యోగులకు రెగ్యులర్ డిఎలు ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో (ఇంగ్లీషు, తెలుగు)రెండు మాధ్యమాలు కొనగింపు, ఉద్యోగ, ఉపాధ్యాయు లకు ఐఆర్ 30 శాతం, 12వ పిఆర్సిని జులై 2023 నుంచి అమలు, అప్రెంటీస్ విధానం రద్దు, మెగా డీఎస్సీని మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

పేదల గుడిసెలకు
సిపిఎం సుందరయ్య కాలనీగా నామకరణం

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని కోడూరు సర్వే నెంబర్-805లో పేదలు వేసుకున్న గుడిసెలకు సిపిఎం సుందర య్య కాలనీగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ నామకరణం చేశారు. ఈ మేరకు గురువారం శాశ్వత ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇంతియాజ్ మాట్లాడుతూ ఇంటి స్థలాల పోరాటం కోసం పోరాటం చేశాం.. కేసు పెట్టారు జైల్లో వేశారు.. అయినా మొక్కవోని దీక్షతో పోరాటం చేశామన్నారు. ముందుండి పోరాడిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్కుమార్పై అక్రమ కేసులు బనాయించి 14 రోజులు జైలుకు పంపారన్నారు. పేదల ఇంటి స్థలాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్లిందన్నారు. దీంతో హై కోర్టు అధికారులకు మొట్టికాయలు వేస్తూ 8 వారాల్లో స్థలాలు చూపాలని ఆదేశించిందన్నారు. ఇప్పటికి 7 వారాలు పూర్తయినా అధికారులు ఆ మేరకు ఎలాంటి చర్యలు చేపట్ట లేదని మండిపడ్డారు. త్వరలోనే ఎన్నికలు వస్తున్నాయని పేదలు బూర్జువా పార్టీలకు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కర్నాటక బాగేపల్లి సిపిఎం నాయకులు మునివెంకటప్ప, చంద్రాయుడు, వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్కుమార్, బడా సుబ్బిరెడ్డి, జంగాలపల్లి పెద్దన్న, రమేష్, గంగాధర్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, రామచంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : మంత్రి

ప్రజాశక్తి -పెనుకొండ

వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మంత్రి గురువారం మండలంలోని దుద్దేబండ, వెంకటగిరిపాళ్యం, గుట్టూరు, అమ్మవారిపల్లి, గోనిపెంట పంచాయతీల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దుద్దేబండ పంచాయ తీలో సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, సింగిల్విండో అధ్యక్షుడు సల్లా సూర్యప్రకాష్రెడ్డి, తదితరులు మంత్రికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అంది స్తున్న సిఎం జగన్ను మరోమారు సిఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర, జడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీ గీతారామ్మోహన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నాగలూరు బాబు, నాయకులు పుష్పం సుధాకర్రెడ్డి, మునిమడుగు శ్రీనివాసులు, చంద్రశేఖర్రెడ్డి, రాజశేఖర్రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి ఉషశ్రీచరణ్కు గజమాల వేసి స్వాగతం పలుకుతున్న వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి
www.prajasakti.com

సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న పల్లె, తదితరులు

శంఖారావం సభను విజయవంతం చేయండి

కొత్తచెరువు : కొత్తచెరువులో శుక్రవారం జరిగే శంఖారావం సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోరారు. కొత్త చెరువులోని ధర్మవరం రోడ్డులో జరుతున్న బహిరంగ సభ ఏర్పాట్ల పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టపర్తి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని కావున టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. గురువారం సాయంకాలం ఈ నియోజకవర్గంలోకి ఆయన వస్తున్నందున బండ్లపల్లి వద్ద ఆయనకు భారీగా స్వాగతం పలుకుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, వైవి మురళి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

కొత్తచెరువు : జనసేన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీలోకి చేరారు. కొత్తచెరువులో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోగాజుల నాగేంద్రతోపాటు మరో 25 మంది యువకులు ఈ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ శివప్రసాద్, నాయకులు విజయ్, జనార్ధన్, నరేంద్ర భూపతి, ఓబి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

పేద విద్యార్థులకు ప్రయివేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలు

ఓబులదేవరచెరువు: ఉచిత విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని ఎంఇఒలు బి. సురేష్‌బాబు, జె.రమణ పేర్కొన్నారు. ఈ మేరకు వారు గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉచిత విద్యా హక్కు చట్టం (2009) ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో ప్రవేశానికి 25 శాతం ఉచిత విద్యను అనాథలు, వికలాంగులు, సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రయివేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు కేటాయింపు చేశారన్నారు. ఒకటవ తరగతిలో ప్రవేశం పొందడానికి అర్హులైన వారు ఈనెల 25 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పంచాయతీ పాలకమండలి సమావేశం

కొత్తచెరువు : కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచి రాధ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొని పంచాయతీ సమస్యలపై చర్చించారు 42 షాపింగ్ గదులకు, వారపు సంత, దినసరి సంత, డైలీ మార్కెట్ నిర్వహణకు వేలం పాటలు నిర్వహించాలని తీర్మానం చేసి జిల్లా పంచాయతీ అధికారులకు పంపించారు. అనుమతి రాగానే వేలం పాటలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి సురేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

పుట్టపర్తి క్రైమ్ : మైనార్టీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆపార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ సర్కిల్ వద్ద టిడిపి ప్రభుత్వం హయాంలో డాక్టర్ అబ్దుల్ కలాం షాదీ మహల్ ఏర్పాటు చేశారు. నిలిచిపోయిన షాదీ మహల్ వద్ద గురువారం టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సెల్ఫీ ద్వారా వైసీపీ ప్రభుత్వానికి ఛాలెంజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి హయంలో షాదీమహల్ నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అది మధ్యలోనే ఆగిపోయిందన్నారు.

నేడు సాయి ఆరామంలో మహిళా దినోత్సవం

పుట్టపర్తి క్రైమ్ : ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సాయి ఆరామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఎం. వి. రామచంద్ర రెడ్డి, టి. కల్పలత, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర సమైక్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి, తదితరులు హాజరుకానున్నారని చెప్పారు.

వైసీపీకి మద్దతుగా నిలవండి

కదిరి టౌన్ : రాబోయే ఎన్నికలు లో వైసీపీ కి మద్దతుగా నిలవాలని కదిరి వైసీపీ సమన్వయ కర్త మాక్బుల్ ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని 21వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వార్డులో తిరుగుతూ వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, పట్టణాధ్యక్షులు జిలాన్ బాషా, నాయకులు పరికి సాదిక్‌బాషా, పాల్గొన్నారు.

కరపత్రాన్ని అందజేస్తున్న మక్బూల్

ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకం

డిఆర్ఓ కొండయ్య

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ కొండయ్య

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రజలకు సరైన సమాచారం అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024 పై మీడియా ప్రతినిధులకు గురువారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు సంబంధించి పలు విషయాలను వివరించారు. అలాగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణ సమయంలో మీడియా పాత్ర ప్రధాన భూమిక పోషించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించే విధంగా మీడియా ప్రతినిధులు ప్రవర్తించాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున ఎన్నికలకు సంబంధించిన విషయాలలో తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల నామినేషన్ విడుదల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడేదాకా మీడియా ప్రతినిధులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ వేలాయుధం, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైముద్దీన్, డిఐఇ ఇంజనీరింగ్ విభాగం రామాంజనేయులు, ఎటిఆర్ఓ ఫక్రుద్దీన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపితోనే బడుగు,బలహీనవర్గాల అభివృద్ధి

ప్రజాశక్తి -పెనుకొండ

బడుగు,బలహీనవర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం అని పెనుకొండ టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని మడకశిర రోడ్డు లోని టిడిపి కార్యాలయం సమీపంలో టీడీపీ యువనేత నారా లోకేష్ ఏర్పాటు చేసిన శంఖారవం సభ లో ఆమె మాట్లాడుతూ అయిదేళ్ల అరాచకపాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. వైసిపి ప్రభుత్వంపై నారా లోకేష్ చేస్తున్న పోరాటానికి యువత, మహిళలు అండగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఒక వైసిపి వలసపక్షి ఎమ్మెల్యే అయి దోచుకొని, దాచుకున్నారని కళ్యాణదుర్గం నుండి వచ్చిన మరో వలస పక్షి ఇక్కడ అభ్యర్థిగా తెచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, యువతకు జాబులు రావాలన్నా మళ్లీ బాబు రావాల్సిందేనన్నారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన ఉమ్మడి గా ఎన్నికల్లో పనిచేసి భారీ మెజారిటీతో గెలిచి చంద్రబాబు, లోకేష్ లకు గిఫ్ట్ ఇస్తామన్నారు.

అన్ని వ్యవస్థలు నాశనం : బికె

జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను నాశనం అయ్యాయని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారధి విమర్శించారు. నారా లోకేష్ నిర్వహించిన శంఖారావం సభ లో అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ నారాయణ తమ క్రషర్ పై దాడులు చేయించి కేసులు పెట్టించి ఆర్థికంగా ఇబ్బంది పెట్టడన్నారు.ఆయిన కార్యకర్తలకు అండగా వుంటూ ఐదేళ్ల పార్టీ కోసం పనిచేసి గుండె ధైర్యంతో ఎదుర్కొన్నామన్నారు. టిడిపి హయాంలో నియోజకవర్గ పరిధిలో 500 కిలోమీటర్లు సిసి రోడ్లు వేస్తే, అయిదేళ్లలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ కిలోమీటరు రోడ్డు వేయలేదన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటు తో ఉపాధి, భూముల విలువ పెరిగాయని ఈ ప్రాంతం అభివృద్ధికి కారణం చంద్రబాబు అని అన్నారు. చంద్రబాబు ను ముఖ్యమంత్రి ని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మాట్లాడుతున్న సవితమ్మ

మాట్లాడుతున్న బికె. పార్థసారధి

అరాచక పాలనను తరిమికొడదాం

మహిళతో మాట్లాడుతున్న పరిటాల జ్ఞాన

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను తరిమికొడదాని టీడీపీ రాష్ట్ర కార్యదర్శికమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 14వ వార్డులో గురువారం పట్టణ ప్రచార కమిటీ ఆద్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగశేషు, భీమనేని ప్రసాద్‌నాయుడు, శీలామూర్తి, చింతపులుసు పెద్దన్న, అం బటిసనత్, రాళ్లపల్లిషరీప్, గుడిపాటి కిశోర్, కరెంటు ఆది, గోసలశ్రీరాములు, అత్తార్ రహీంబాషా, బడిగింజల రమణ, గంగారపురవి, మాధనసుబ్బయ్య, రావులచెరువు కుళ్లాయప్ప, మాధవరెడ్డి, బీరేశీన, నాగేంద్ర,తొగట అనిల్, వాసుదేవ, వీరయ్య, బాబావలి, మున్ని తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళాభివృద్ధి : టిడిపితోనే మహిళాభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన పేర్కొన్నారు. పట్టణంలోని 23వ వార్డులో గురువారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతింటికితిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫణికుమార్, అడ్రామహేశ్, నాగూర్ హుస్సేన్, వెంకటేశ్, పురుషోత్తం గౌడ్, కేశగాళ్లశీన, రాంపురంశీన, గంగారపురవి, గడ్డంకుళ్లాయప్ప, కత్తులబాబీ, చీమలనాగరాజు, అంకేదుర్గేశ్, తోట నారాయణస్వామి, అశోక్, బత్తలగంగాధర్, ముతుకూరుబీబీ, మహేశ్వరి, కత్తులసునీత, స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

జనసేన అపార్ట్‌మెంట్‌లో సోదాలు అన్యాయం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న 'చిలకం'

ధర్మవరం టౌన్ : విజయవాడలో జనసేనపార్టీ కార్యాలయ సిబ్బంది బసచేసే అపార్ట్‌మెంట్‌లో పోలీసులు ఎటువంటి కారణాలు చెప్పకుండా సోదాలు చేయడంలో ఆంతర్యమేమిటని జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం తన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయ సిబ్బందికి చెందిన అపార్టమెంట్‌లో మంగళగిరి సీఐ, పోలీసులు ఎలాంటి అనుమతి లేకుండా బుధవారం రాత్రి సోదాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. జనసేన, టీడీపీలు పొత్తు ఖరారైనప్పటి నుంచి సిఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుని దిక్కుతోచని స్థితిలో ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని ఇలాంటి విషయాలపై మీద అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటివరకు మన రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు.

కదిరి అర్బన్ : జగన్ రెడ్డికి వ్యతిరేక పవనాలు ఇస్తున్నాయని, షర్మిల పోటు , సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి గొడ్డలి పోటు కేసులలతో ఓటమి తప్పదన్న ఉద్దేశంతో జగన్ మానసికరోగిగా మారారని కదిరి జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ వ్యాఖ్యానించారు. తెలుగు దేశం , జన సేన పొత్తును జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వైసిపి ఓటమి పాలవుతున్నామనే మానసిక ఒత్తిడిలో అసహనంతో ఏం చెయ్యాలో దిక్కు తోచక జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యం అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జన సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్న సిబ్బందిని వేధించడం ఎంతవరకు సబబని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కాయల చలపతి, ఉపాధ్యక్షులు, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ప్రధాన కార్యదర్శి వానిల్లి అంజిబాబు , నల్ల చెరువు మండల కన్వీనర్ సాకే రవి కుమార్, పెద్ద గోవిందు రెడ్డెప్ప , అరవింద్ , వెంకట రమణ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-హిందూపురం

యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆదుకోవడంలో భాగంగా ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నో చర్యలు తీసుకుంటున్నట్లు కెవిఐసి రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ గ్రేప్, అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి అందులో నైపుణ్యం కనబరిచిన వారికి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల్లో రుణ సహాయం అందించి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే హిందూపురం ప్రాంతంలో ఇప్పటికే 430 మందికి శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. వీరికి తమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా రంగాలకు సంబంధించిన టూల్ కిట్లను అందజేస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పట్టణంలోని ఎంజీఎం పాఠశాల క్రీడా మైదానంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ మనోజ్ కుమార్‌తో పాటు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. అదేవిధంగా ఇప్పటికే శిక్షణ పొంది ఆయా రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న వివిధ రాష్ట్రాలకు సంబంధించిన పారిశ్రామికవేత్తలు పట్టణంలోని రైల్వే కమ్యూనిటీ హాలు లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ ఎగ్జిబిషన్ ను చైర్మన్ తదితర ఉన్నతాధికారులు ప్రారంభిస్తారన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు. పట్టణ ప్రజలు ,మహిళలు ఆయా ఎగ్జిబిషన్ తిలకించి అందులో ఉత్పత్తులను పరిశీలించవచ్చని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో భాగంగా గతంలో ఎప్పుడూ లేని విధంగా తొలిసారిగా హిందూపురంలో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడు, కేరళ, జమ్మూ కాశ్మీర్, కర్నాటక, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 600యూనిట్లు ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు దేవేంద్ర కుమార్ గౌతమ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేసాం : ఎమ్మెల్యే

ఇంటి పట్టా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పేదవారి సొంతింటి కలను సాకారం చేశామని స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిడ్కో అపార్ట్‌మెంట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో అపార్ట్‌మెంట్‌ను పేదలకు అందించేందుకు నెలకు రూ.4వేలు కంతులు చెల్లించాలని నిబంధన పెట్టి వ్యాపారం చేశారన్నారు. పేదవారు నెలసరి ఇంటి అద్దెలు కట్టుకోవడమే గగనమౌతున్న తరుణంలో నెల వాయిదాలు ఎలా చెల్లించగలరని ఆలోచించిన సీఎం వైఎస్ జగన్ ఉచితంగా పేదలందరికి అపార్ట్మెంట్లలో ప్లాట్లు పంపిణీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్‌ను కూడా కేవలం రూ.1కే చేసి లబ్దిదారులకు యాజమాన్య హక్కులను కల్పించడం జరిగిందన్నారు. మొత్తం రూ.75కోట్లతో 30 బ్లాక్ లను నిర్మించడం జరుగుతోందన్నారు. అపార్ట్‌మెంట్‌లో ఒక్కో ప్లాట్ నిర్మాణానికి రూ.6.50 లక్షలు ఖర్చు పెట్టడం జరుగుతోందన్నారు. స్థలంతో పాటు మార్కెట్లో ఒక్కో ప్లాట్ విలువ రూ.12.80 లక్షలు విలువ ఉంటుందన్నారు. ఇంత ఖరీదైన ప్లాట్‌ను ప్రభుత్వం ఉచితంగా అందించడం చరిత్రాత్మకమన్నారు. టిడ్కో అపార్ట్‌మెంట్లలో నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని నెలరోజుల్లోపు చిన్న చిన్న పనులు పూర్తి చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చి గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. పేద ప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేసేందుకు ధర్మవరంలో ఇప్పటికే 13వేల మందికి ఇళ్ల పట్టాలను అందించడంతో పాటు గృహనిర్మాణ సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ రాంకుమార్, ఏపీ డిడ్కో సిఎల్‌టిసి తిరుమణి, వైసిపి పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, ఎర్రగుంట భాగ్యలక్ష్మి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, కడప రంగస్వామి, జేసీబీరమణ, కేతాలోకేష్, అత్తార్ జిలాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

తనకల్లు : మండల కేంద్రంలోని బూడిద గడ్డ వీధి లో ఉండే రజక వెంకటరమణ గత శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీతో రజక సంఘం అధ్యక్షులు మిరాశి వేమనారాయణ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు మృతుని కుటుంబసభ్యులకు 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోంపాల్యం నాగభూషణం, జనసేన మండల్ కన్వీనర్ కెవి. రమణ, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, తీరుపల్లి దామోదర్, గౌనోరి గోపీనాథ్, మైనార్టీ నాయకులు రెడ్డిఖాన్, ప్రసాద్ రెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

గాండ్లపెంట : మండల పరిధిలోని వద్దిరెడ్డిపల్లికి చెందిన చల్ల ఆంజనేయులు మృతిచెందాడు. దీంతో స్థానిక సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుని నామిని నిరూపిణికి వైఎస్ఆర్ బీమా సాయం పదివేల రూపాయలు అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జి.రవీంద్ర రెడ్డి, స్థానిక సర్పంచి ఎస్ రహమతుల్లా, నాయకులు జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ స్పెషల్ ఫోర్స్ రూట్ మార్చ్

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణంలో గురువారం సాయంత్రం డీఎస్పీ శ్రీనివాసులు, వన్‌టౌన్, టూటౌన్ సిఐలు సుబ్రహ్మణ్యం, అశోక్ కుమార్ సమక్షంలో బీఎస్ఎఫ్ స్పెషల్ ఫోర్స్ పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపైన అన్ని సర్కిళ్లలో రూట్ మార్చ్ చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గానికి ఎన్నికల విధులకు బిఎస్ఎఫ్ స్పెషల్ ఫోర్స్ వచ్చాయని ఎన్నికలు ముగిసేవరకు వారు విధులు కొనసాగిస్తారని డీఎస్పీ తెలిపారు.

కందికుంట యశోదమ్మ ప్రచారం

కదిరి టౌన్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ రోజు గురువారం 25వ వార్డులో కందికుంట యశోదమ్మ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్, భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కటిక ఖాదర్‌బాషా, హిదాయత్, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, మున్నా, అయ్యూబ్, ఖతాబ్, ఇలియాజ్, దాదాపీర్, అస్లమ్, సలాం బీడీ ఇస్మాయిల్, మహిళ నాయకులు పర్వీన్ బాను, పీట్ల.రమణమ్మ, గంగరత్నమ్మ, ఉమాదేవి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని అందజేస్తున్న కందికుంట యశోదమ్మ

లోకేష్ వ్యాఖ్యలపై వైసిపి ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

'వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరిలో నిన్ను....కుప్పంలో మీ నాన్నా చంద్ర బాబును, హిందూపురంలో మీ మామా బాలయ్యాను ఓడించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నా'రని వైసిపి నాయకులు నారా లోకేష్‌ను ఉద్దేశించి విమర్శించారు. గురువారం హిందూపురంలో టిడిపి నాయకులు లోకేష్ చేసిన వ్యాఖ్యలపై వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులు వేణురెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అదే విధంగా నవీన్ నిశ్చల్ వర్గీయులు అంబేద్కర్ సర్కిల్‌లో లోకేష్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నారా లోకేష్ హిందూపురంలో శంఖారావం సభను పెట్టడం స్వాగతిస్తున్నామన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విమర్శలు గుప్పించడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. హిందూపురంలో టిడిపి అధికారంలో ఉన్న 2014-2019 సమయంలో ఎంత మందిపై అక్రమ కేసులు బనాయించారో అప్పటి మన్సిపల్ చైర్‌పర్సన్ భర్తను అడగాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు షాజియా, రహమత్ బి, నాగేంద్ర కుమార్, లేపాక్షి మండల కన్వీనర్ నారాయణ స్వామి, శ్రీనివాస రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

ప్రజాశక్తి-హిందూపురం

సమాజం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా అదనపు జడ్జి కంపల్లె శైలజ అన్నారు. గురువారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా అదనపు జడ్జితో పాటు సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, మహిళా ఉద్యోగులు, మహిళా న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అదనపు జడ్జి శైలజ మాట్లాడుతు ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళలు ఎంతో నైపుణ్యంగా రాణిస్తున్నారన్నారు. ప్రతి మహిళ తాము పని చేస్తున్న రంగంలో అంకితభావంతో పని చేయాలన్నారు. తద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మాట్లాడుతు మహిళ లేనిదే సమాజం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : ప్రతి మహిళ ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఐసిడిఎస్ పీడీ లక్ష్మికుమారి, సిడిపిఒ రాధిక పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కదిరి సిడిపిఒ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పీడీ, సీడీపీవో మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత తరుణంలో సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇటు కుటుంబ సభ్యులను పోషించుకుంటూ, ప్రోత్సహించుకుంటూ, ప్రతి వృత్తిలోనూ నైపుణఅనంతరం బెస్ట్ అంగన్వాడి కేంద్రాలను ఎంపిక చేసి అంగన్వాడీలకు ప్రశంస పత్రాలను అందించి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మాబున్నీసాతో పాటు అంగన్వాడీలు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నల్లచెరువు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తనకల్లు, నల్లచెరువుకు చెందిన అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి సిడిపిఒ గంగరత్నమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ ఆవరణంలో గురువారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉన్నత విద్యావంతులుగా ఉన్నత స్థాయిలో చేరుకునే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం హేమలత, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ మహిళల పట్ల వివక్ష పూర్తిగా పోలేదని, హక్కులు సంపూర్ణంగా దక్కడం లేదన్నారు. వాటి కోసం పోరాడాలని అందు కు చదువే ఆయుధం కావాలన్నారు. ప్రతి 1000 మంది పురుషులకు 924 మంది స్త్రీలే ఉన్నారన్నారు. 35శాతం మహిళలే ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. 33 శాతం రిజర్వేషన్‌పై పార్లమెంట్‌లో చట్టం చేసినా అమలు కావడం లేదన్నారు. అనంతరం 'ధీర' అనే ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.ఆదిశేషురెడ్డి, ఎఒ కేశవ, జెవివి జిల్లా కార్యదర్శి హరి, జోనల్ కార్యదర్శి ఇమ్రాన్, లైబ్రేరియన్ భారతి, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

శంఖారావం సభాస్థలి పనుల పరిశీన

కదిరి టౌన్ : నారా లోకేష్ చేపట్టిన శంఖారావం సభకు సంబందించిన పనులను టిడిపి కదిరి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని మదనపల్లి రోడ్డు దేవర చెరువు సమీపాన కొత్త బైపాస్ రోడ్డు వద్ద శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట సభా స్థలి పనులను శ్రేణులతో కలిసి పరిశీలించారు. టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు సభను విజయవంతం చేయాలని ఈసందర్భంగా ఆయన కోరారు.



సభా ఏర్పాట్లు పరిశీలిస్తున్న కందికుంట, తదితరులు